# యువతరం

— ఎన్. భవాని

మధుమూర్తిగారి కళ్ళు నిప్పులు చెరుగుతున్నాయి. ఎదురుగా చేతులు కట్టుకుని నిలబడ్డాడు మేనల్లుడు జయరాం. ఆయనకు వెనుకగా నిలబడివున్నారు భార్య కమల, కూతురు సుజాత.

"అయితే దాన్ని తప్ప ఎవరినీ చేసుకోనన్న మాట. సుజాతని చేసుకుంటావనేగా నిన్నింతవాడిని చేసింది!" సూటిగా చూస్తూ అన్నారు.

"నేనెప్పుడూ ఆ మాట మీతో చెప్పలేదు మావయ్యా! సుజాతను చెల్లెల్లా చూసుకున్నాను" వినయంగా అన్నాడు జయరాం.

"అవునా! రోజులతోపాటే వరుసలూ మారుతున్నాయి" వ్యంగ్యంగా అన్నాడు మధుమూర్తి.

"క్షమించండి మావయ్యా! చిన్నప్పటి నుంచి ఎత్తుకు ఆడించిన సుజాతను ఆ దృష్టితో చూడలేదు. కాబట్టి వాణిని తప్ప మరొకరిని చేసుకోలేను." నమ్రతగానే చెప్పాడు.

అప్పటివరకూ మౌనంగా వున్న కమలమ్మ "తిన్నయింటి వాసాలు లెక్కపెట్టేరకం" ఈసడింపుగా అన్నది.

"మీరెన్నైనా అనండి. నా ఉద్దేశం యిది" నిర్లక్ష్యంగా అన్నాడు జయరాం.

"ఇన్నాళ్ళకు నన్నెదిరించేంతటి వాడివయ్యావ్!"

"నేనలా అనుకోవడం లేదు. మీరే నేనేదో తప్పు చేస్తున్నట్టు మాట్లాడుతున్నారు."

"కుక్కని తీసికొచ్చి సింహాసనమెక్కిస్తే యిలాగే ఉంటుంది. నాకు నీతులు నేర్పుతున్నావన్న మాట!"

"మీ మాట వినలేదని ఇప్పుడు నా ఏవరి కొన్ని గుర్తు చేయనక్కరలేదు మావయ్యా! నేను మీకు నీతులు చెప్పేటంతటివాణ్ణి కాను. అలా అని నేనూ మరొకరితో చెప్పించుకునేంత పసివాణ్ణి కాదు." ఆయనెంత మండిపడుతున్నప్పటికీ ప్రశాంతంగానే జవాబిస్తున్నాడు జయరాం. అది చూసి అగ్నికి ఆజ్యం పోసినట్టయింది.

"షటప్! చెడిపోయేవాడిని ఎవ్వరూ బాగు చేయలేరు. నీవొక్క క్షణం కూడా యిక్కడ ఉండటానికి వీల్లేదు. నేను వచ్చేసరికి యింట్లో కనిపించడానికే వీల్లేదు" అంటూ దూకుడుగా వెళ్ళిపోయాడు వీధిలోకి.

* * *

అర్ధరాత్రి దాటింది. తలుపులు కొడుతున్న శబ్దం వినిపించి, నిద్రపోతున్న శేఖర్ బద్ధకంగా లేచి కళ్ళు నులుపుకుంటూ టైమ్ చూశాడు. ఒంటిగంట. "ఎవరబ్బా" అనుకుంటూ తలుపు తీశాడు. సూట్‌కేస్‌తో లోపలికి వచ్చిన వ్యక్తిని చూసి ఆశ్చర్యపోయాడు. "జయరాం! ఎన్నిసార్లు పిల్చినా రానివాడివి. హఠాత్తుగా వూడిపడ్డావ్. ఏమిటి విశేషం?" సంతోషంతో స్నేహితుణ్ణి పట్టుకుని కుదిపేస్తూ అడిగాడు శేఖర్.

"కొంచెం గాలి పీల్చుకోనివ్వు. తర్వాత చెప్తాను." అంటూ మంచంమీద కూచున్నాడు జయరాం. శేఖర్ సూట్‌కేస్ తీసుకుని మంచంక్రిందకు తోసి కుర్చీలో

కూతుంటూ ఇంకచెప్పరాబాబూ" అన్నాడు సంగతంతా చెప్పి "జరిగిందదిరా శేఖర్ ప్రస్తుతం నాకేదైనా ఉద్యోగం కావాలి" అన్నాడు జయరాం

"ఒకప్పుడు నువ్వు నాకిప్పించావ్ పరిస్థితులు మారిపోవటం వల్ల యిప్పుడు నువ్వొచ్చి నన్నడుగుతున్నావ్. చూడరా యింతలోనే ఎంత మార్పో" బాధపడుతూ అన్నాడు శేఖర్,

"అప్పుడు నేను మధుమూర్తిగారి మేనల్లుణ్ణిరా!" బాధను దిగమ్రింగుకుని అన్నాడు జయరాం.

"నాకు తెలిసిన కంపెనీలో మేనేజరు పోస్టు ఖాళీగా ఉంది. తప్పకుండా ప్రయత్నిస్తాను దిగులు పడకు పడుకో."

"నీ సహాయాన్ని నేనెప్పుడూ మర్చిపోనురా!" కృతజ్ఞతా పూర్వకంగా అన్నాడు.

"ఏడ్చావులే పడుకోవోయ్" నవ్వుతూ మందలించాడు శేఖర్.

నిద్రపోయిన శేఖర్‌ని చూసి "అందుకే వాణి, 'ఫ్రెండ్‌షిప్ ఈజ్ బెటర్ దేన్ ది రిలేషన్‌షిప్' అంటుంది" నవ్వుకున్నాడు జయరాం ఇప్పుడేం చేస్తుందో యేమో అనుకుంటూ అలాగే నిద్రాదేవి ఒడిలోకి చేరాడు జయరాం

వారం దాటిపోయింది. జయరాంకి ఉద్యోగం దొరకలేదు. శేఖర్ ప్రయత్నిస్తూనే ఉన్నాడు

"అంత దీర్ఘంగా చదువుతున్నావ్. ఎక్కడినుంచిరా ఉత్తరం?" బజారు నుండి అప్పుడే వచ్చిన శేఖర్ అడిగాడు

"వాణి రాసింది" నీరసంగా చెప్పాడు జయరాం

"వాణి రాసిందా! అయితే ఆ మొహమెందుకలా ఆముదం తాగినట్టు పెట్టావ్."

తాకపోతే అమృతం తాగినట్టెలా ఉంటుంది? అక్కడ తన పరిస్థితి ఏమో బాగుండ లేదట వెంటనే రమ్మని రాసింది" నిస్పృహగా అన్నాడు

"వెళ్ళి తీసుకురా దానికింత ఆలోచనెందుకు!" చాలా తేలిగ్గా అన్నాడు శేఖర్.

"నీ కలానే ఉంటుంది. నాకు చూస్తే యింతవరకు ఏ దారీ కన్పించలేదు వాణిని తీసికొచ్చి యేం చెయ్యను?"

"అలా అని నమ్మించి మోసం చేస్తావా? చేతకానివాడి వెందుకు ప్రేమించావ్" కొంచెం కోపంగా అన్నాడు.

"నో, నో! నువ్వు నన్నర్థం చేసుకోవటం లేదురా శేఖర్"

"ఏమిట్రా అర్థం చేసుకునేది? వెంటనే వెళ్ళి తీసుకురా, రోజులన్నీ ఒకేలా ఉండవ్ కొన్నాళ్ళు చీకటి, మరికొన్నాళ్ళు వెన్నెల ఇదీ అంతే మా చెల్లి గుమ్మంలో కాలు పెట్టిన వెంటనే ఉద్యోగం వస్తుంది. యూ డోంట్ వర్రీ, వెంటనే వెళ్ళు" బలవంతం చేశాడు. స్టేషన్ నుండి యింటికొచ్చిన శేఖర్ యింటిగలావిడతో మాట్లాడి పక్కనే వున్న మరో గదిని కూడా తీసుకున్నాడు

* * *

రాజమండ్రిలో ట్రైయినెక్కిన జయరాంకి వాణి నెప్పుడు చూస్తానా అన్న ఆతృత ఎక్కువైంది. వాణి రాసిన లెటర్ పదే పదే చదువుకుంటున్నాడు. మొదట వాణికి, తనకు పరిచయమైన సంఘటనలు ఊహించుకుంటూ తీయతీయని తలపులు తలపోస్తున్నాడు.

వాణి మధుమూర్తిగారి దూరపు బంధువు. ఆమె తల్లిదండ్రులు చనిపోవడంతో ఏకాకిగా వున్న వాణిని, సహజంగా దయార్ద్ర హృదయుడైన మధుమూర్తిగారు చేరదీశారు అప్పటికే ని జామ్ ఫస్టియర్ పూర్తిచేసిన వాణిని ఆమె యిష్టప్రకారం

హాస్టల్లో వుంచి చదివిస్తున్నారు.

మధుమూర్తిగారి ఏకైకసంతానం సుజాత వాణీతోపాటు బి ఎ సెకండియర్ చదువుతోంది. కొడుకులులేని మధుమూర్తిగారు అక్కకొడుకుని దగ్గరుంచుకుని చదివించారు అతనే జయరాం

సెలవుల్లో యింటికి వచ్చే వాణిని చూస్తే జయరాం మనసు మనసులో వుండేది కాదు అయినా కోరికను బలవంతాన అణచుకునేవాడు ఇప్పటి కాలేజి స్టూడెంటుల్లా ఫాషనబుల్‌గా వుండక ఎంతో సింపుల్‌గా వుండే వాణిని తాను ప్రేమిస్తున్నట్లు తెలుసుకోవటానికి ఎంతో కాలం పట్టలేదు

ఆ సంగతి ఆమెతో చెప్పాలనుకున్నాడు ఓసారి సమయం కలిసొచ్చింది,

మధుమూర్తిగారు కమలమ్మ, సుజాత ముగ్గురూ పిక్చర్ కెళ్ళారు. ఫైనలియర్ పరీక్షలు రాసి అప్పుడే యింటికి వచ్చింది వాణి

ఎవరూ లేరే! ఎక్కడికెళ్ళారేమిటి?" జయరాంని అడిగింది ఆశ్చర్యపోతూ వాణి

"సినిమాకు ఇదేనా రావటం?' నవ్వుతూ సంతోషంగా అడిగాడు. అవునన్నట్లు తలాడించింది.

'మరి ఒక్కడివే వున్నావే" అన్నది.

"లేదు జంటగానే ఉన్నాను." చిలిపిగా నవ్వుతూ అన్నాడు,

"జంటగానా?" అదెవరు?" ఆశ్చర్యపోతూ చుట్టూ చూసింది.

ఇంకెవరు? ఎదురుగా నువ్వుండగా ఒంటరివాడ నెలా ఔతాను" ఆమె కళ్ళల్లోకి గొంతుగా చూస్తూ అన్నాడు. వాణి బొటనవేలుతో నేలను రాస్తూ సిగ్గుపడుతూ తల వంచుకుంది "కాసేపలా డాబా మీద కూర్చుందాం రా వాణీ!" చొరవగా ఆమె చేతిని పట్టుకున్నాడు జయరాం. మౌనంగా అతన్ననుసరించింది వాణి.

పున్నమి వెన్నెల పిండారబోసినట్లుగా వుంది చల్లని ఆ వెన్నెల్లో చాప వేసుకుని వొకరిప్రక్క ఒకరు కూచున్నారు. "పరీక్షలన్నీ బాగా రాశావా వాణీ?" ఆమె చేతిని మృదువుగా నిమురుతూ అడిగాడు.

"క్లాస్ వస్తుంది"

"వెరీగుడ్. నిన్నొక మాట అడగాలని చాలా కాలం నుండి అనుకుంటున్నాను. సూటిగా సమాధానం చెప్పు

"అడుగు చందమామను చూస్తూ అంది.

"నిన్ను నేను ప్రేమిస్తున్నాను నీవంగీకరిస్తే పెళ్ళి చేసుకుందాం"

"సుజాత నేం చేస్తావ్? మీ మావయ్య ఒప్పుకోడు"

"నువ్వు సరేనంటే అవన్నీ నే చూసుకుంటాను"

నాకెందుకో భయంగా ఉంది ఆమె మనస్సు అతని కర్థమైందా క్షణంలోనె

"అందరినీ ఒప్పించే బాధ్యతనాది, లేదంటారా మనను విడదీయటానికి వాళ్ళకు హక్కులేదుగా!

"తొందరపడి వొక నిర్ణయానికి రావటం అంతమంచిది కాదేమో!" భయంగా అంది.

"నువ్వనవసరంగా భయపడుతున్నావ్. ధైర్యంగా ఉండు నాలుగు రోజుల్లో అన్నీ తేలిపోతాయ్." తర్వాత మధుమూర్తిగారు అంగీకరించకపోవటం వల్ల వాణి తన ఫ్రెండ్ శ్రీలత యింట్లో తలదాచుకుంటోంది.

రిజిష్ట్రారు ఆఫీసుముందు రిక్షాదిగుతున్న సుజాతను చూసి వాణి విస్తుపోయింది. అప్రయత్నంగా" సు . జా .. త' అంది

అంతా అటుచూశారు.

"నువ్వింకా రాలేదేమిటా అని ఎదురు

(మిగతా 57 వ పేజీలో)

# యువతరం

(48 వ పేజీ తరువాయి)

చూస్తున్నాను. సమయానికొచ్చావ్" "నవ్వుతూ ఎదురువెళ్ళాడు జయరాం. వాణి మరింత ఆశ్చర్యపోతూ" సుజాత వస్తున్నట్టు నీకు తెలుసన్నమాట!

మన పెళ్ళి వెనక సుజాత పాత్రెంతో ఉంది. సుజాత అండ ఉండబట్టే మావయ్యను ఎదిరించగలిగాను"

ఇష్టంలేని వాళ్ళను చేసుకునేకంటే "యిష్టమైన వాళ్ళను చేసుకుంటేనే జీవితాలు సుఖ సంతోషాలతో శోభిల్లుతాయి" సుజాత వాణిని అప్యాయంగా దగ్గరకు తీసుకుంటూ అంది.

"నిన్నెలా అభినందించాలో తెలియటం లేదు సుజా!" కృతజ్ఞతా భావంతో చూస్తూ అంది.

"అంతా అక్కడే నిలబడిపోయారు. రండి! రండి! అంటూ ఆఫీసులోపలినుంచి వస్తూ సుజాతను చూసి

"హల్లో! మీరూ యిక్కడికే వచ్చారా!" ఆశ్చర్యంగా అడిగాడు శేఖర్.

"మా సుజాత నీకెలా తెల్సు?" జయరాం అడిగాడు.

"అవన్నీ తర్వాత చెప్తాను ముందు రండి" అంటూ శేఖర్, అతని వెనకఅంతా లోపలికెళ్ళారు.

వాణీ జయరాంల పెళ్ళి నిరాడంబరంగా జరిగిపోయింది. శేఖర్, సుజాత, శ్రీలతలు సాక్షి సంతకాలు చేశారు. వాళ్ళందరికీ ఆ రోజు శ్రీలత వాళ్ళ యింట్లో డిన్నర్ ఏర్పాటు చేసింది.

"సుజా! శేఖర్ నీకెలా తెల్సు?" వాణి అడిగింది.

"అనుకోకుండా ఈ రోజే పరిచయమైంది ట్రైన్‌లో నాపర్సు ఎవరో కొట్టేశారు. టికెట్ కూడా అందులోనే ఉంది. టికెట్ కలెక్టర్ వచ్చి అడిగేంతవరకూ దాన్ని చూసుకోలేదు. చాలా భయపడిపోయాను. దొంగలా నిలబడ్డాను. ఆ టికెట్ కలెక్టర్ యీయన ఫ్రెండ్ అవటంవల్ల మా యిద్దరికీ పరిచయం లేకపోయినా శేఖర్‌గారు సర్దిచెప్పి పంపేశారు. ప్రక్క స్టేషన్‌లో నాకు టికెట్ తెచ్చి మరో అయిదు రూపాయలిచ్చారు. నేను చాలా బిడియపడ్డాను. అయినా పరిస్థితులకు తలవంచాను. ఇంటికెళ్ళగానే డబ్బు పంపిస్తానని వారి అడ్రస్‌కూడా అడిగి తీసుకున్నాను. మళ్ళీ అనుకోకుండా ఇద్దరం యిక్కడ కలిశాము" సిగ్గుపడుతూ తల దించుకుంది సుజాత.

"మా శేఖర్ చాలా హెల్ప్ చేశాడన్నమాట. వెరీగుడ్ జయరాం అన్నాడు.

---

## అ త్యా శ కు పో

బ్రిటన్‌లో ఓ ఆసామి తన పేరుకి చుట్టాల అందరిపేర్లూ తగిలించుకున్నాట్ట. మొత్తం 18 పేర్లు. ఇందుకు కారణం పేర్లపిచ్చి ఏంకాదట. అలా పేర్లు పెట్టుకున్న చుట్టాల్లో ఎవరైనా హరీఅంటే వాళ్ల ఆస్తి తనకు వచ్చిచేరుతుందని ఆశ. కాని పాపం ఈయన ఆశలు ఫలించలేదట. ఇంతవరకూ చనిపోయిన చుట్టాలంతా ఈయనకు అప్పుల మిగిల్చి చనిపోయార్ట.

సేకరణ : వసంత.

కాలేదేముంది ఎవ్వరికైనా అనుకో కుండా ఒక్కొక్కసారి అలా జరుగుతుంది" అన్నాడు శేఖర్

"ఏదైనా చాల సింపుల్‌గా తీసుకుంటావు. అదే నీలో ఉన్న గొప్పతనమురా శేఖర్" అతని భుజం మీద చేయి వేస్తూ అన్నాడు జయరాం

• • •

సంవత్సరం జరిగిపోయింది.

శేఖర్, సుజాతలు ఒకే వూళ్ళో ఉండటం వల్ల యిద్దరూ తరుచుగా కలుసుకునే వాళ్ళు. ఒకరి కొకరు అర్థం చేసుకుని దగ్గరయ్యారు. పెళ్ళిచేసుకోవాలని అనుకున్నారు

ఒక రోజు సుజాత తండ్రితో చెప్పింది ఆయన పెళ్ళికి అంగీకరించ లేదు సుజాతకు చాల కోపం వచ్చింది

"ఎంత సేపు వాదాలు, ఆస్తులనే అంటున్నారు గాని మీ కూతురు సుఖాన్ని కోరటంలేదు మీ ఆస్తితో మీరే వుండేగండి" తండ్రిని ఎదిరించి, ఆ రాత్రి ఎవరికీ చెప్పకుండా జయరాం యింటికి వచ్చేసింది. వాణి జయరాంలు జరిగిందంతా విని ఆశ్చర్య పోయారు

"చాలా తొందర పడ్డావ్ సుజాతా," జయరాం మందలించాడు

"లేదు బావా, ఆలోచించే ఈ నిర్ణయాని కొచ్చాను. ఆయన కొచ్చే జీతంలో మా సంసారం హాయిగా గడిచి పోతుంది. నాన్నగారు యీ స్థిత్వం వదలనప్పుడు యేం చెయ్యాలి?"

వాణీ జయరాంలు చాల సేపు ఆలోచించు కున్నారు. చివరకు జయరాం అన్నాడు. "ఆల్ రైట్ సుజాతా, శేఖర్ చాల మంచి వాడు వాణీదయవల్లే నేను ఈ నాడు సుఖంగా ఉండగలుగు తున్నాను తప్పకుండా మీ పెళ్ళి చేయిస్తాను నువ్వు కంగారు పడకు" ధైర్యం చెప్పాడు.

అనుకున్న రోజు రానేవచ్చింది అంతా రిజిస్ట్రార్ ఆఫీసుకు ప్రయాణమై వెళ్ళి పోతున్నారు. గుమ్మం ముందు ఆగిన కారు నుండి దిగుతున్న మధుమూర్తిని, కమలను చూసి అంతా స్తంభించి పోయారు

జయరాం నిలదొక్కుకుని "రా మావయ్యా, మీరు రావను కున్నాను. సమయాని కొచ్చారు చాలా సంతోషంగా ఉంది" నవ్వుతూ ఎదురెళ్ళాడు.

"నువ్విచ్చిన టెలిగ్రాం అందింది రాకేం చేస్తాం, స్వార్థత్వంతో యేదో అన్నాను, నాకు తెలియకుండా వచ్చేసింది దాని మాట కాదని నేను మాత్రమేం సుఖపడ గలను? మీ రంతా దూరమై పోతున్నపుడు నాకీ ఆస్తి మాత్రం దేనికి? అంతా కలసి నా కళ్ళు తెరిపించారు మా ఆస్తి అంతా చివరకు నా వాళ్ళది; వాళ్ళ మీద కత్తి కట్టి నేను సాధించే దేమిటి? అందరం యింటికి వెళ్ళి పోదాం రండి దిక్కులేనట్టు రిజిస్ట్రార్ ఆఫీసులో యెందుకు పెళ్ళిచేసుకోవాలి? నా కూతురు పెళ్ళి నా చేతులతోనే ఘనంగా చేస్తాను"

మధుమూర్తిగారి మాటలు వాళ్ళందరినీ ఆనందాశ్చర్యాలలో ముంచి తేల్చాయి.

"నాన్నా!" అంటూ ఆనంద బాష్పాలతో సుజాత తండ్రిని చేరుకుంది.

సుజాతా శేఖర్‌లు పాదాభి వందనం చేశారు. మధుమూర్తికి

"చివరికి యువతరానిదే విజయం, నేనే ఓడి పోయాను?" ఇద్దరినీ లేవనెత్తుతూ నవ్వుతూ అన్నాడు మధుమూర్తి

"ఇప్పటికైనా నిజం తెలుసు కున్నారు. మాకెంతో కన్నుల పండుగగా ఉంది" సంతోషంతో అంతా అన్నారు.

దగ్గరలో వున్న గుడి గంటలు గణ గణ మ్రోగాయి అందరి హృదయాలు తేలిక పడ్డాయి. సుజాతా శేఖర్‌లు వొకరి మొహా లొకరు సంతోషంతో చూసుకున్నారు. ★